### బేడ బుడగ కులాలను
# ఎస్సీ జాబితాలకి చేర్చాలి

- కేంద్ర ప్రభుత్వ సోషల్ జస్టిస్ సెక్రెటరీ సెక్రెటరీ అమిత్ యాదవ్‌కు
- వినతి పత్రం అందజేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం బ్యూరో డిసెంబర్ 11 నవభూమి** 16 సంవత్సరాలుగా ఎటువంటి క్యాస్ట్ సర్టిఫికెట్ పొందకుండా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు కు దూరంగా ఉన్నటువంటి తాము ఏ కాస్ట్ లో ఉన్నామో తెలియక, విద్య , ఆర్థిక మొదలైన వాటిని లబ్ధి పొందలేక బాధపడుతున్న బేడ / బుడగ సంఘం ఆవేదనను, వారు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను కేంద్ర ప్రభుత్వ సోషల్ జస్టిస్ సెక్రటరీ అమిత్ యాదవ్ కి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సంఘం నాయకులతో కలసి వివరించడం జరిగినది. వీరు సమాజంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని,వీరి కోసం జె సీ శర్మ కమిషన్" అప్పట్లో నారా చంద్రబాబునాయుడు 2017 లో ఏర్పాటు చేశారని తెలియజేశారు. 2018 లో అన్ని జిల్లాల్లో ఈ కమ్యూనిటీని పరిశీలించి కమిషన్ తన నివేదన సమర్పించిందని, 2019 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపినదని తెలియజేశారు. ఈ కమ్యూనిటీ ఆక్ట్ 108 ప్రకారం 1976లో ఎస్సీ జాబితాలు చేర్చారని (%ంషి%-59) 2008 వరకు కొనసాగించారని, 2002లో ఎస్సీ జాబితా నుంచి తొలగించిన తర్వాత, 2008 సర్క్యులర్ 144 నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసివేసిందని సంఘం నాయకులు తెలియజేశారు. ఈ సంఘం యొక్క సమస్యను ఇటీవల కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి పంపి ఉన్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తగు చర్యలు తీసుకోవాలని బేడ/ బుడగ సంఘం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. గతంలోనే ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు నంద్యాల ఎంపీ కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ కి, కేంద్ర అమిత్ షా కి ఈ కమ్యూనిటీ గురించి తెలియజేస్తారని అనంతపురం పార్లమెంట్ సభ్యులు కూడా మంత్రి కి, సోషల్ జస్టిస్ సెక్రటరీ కి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సంఘం వారికి నారా చంద్రబాబునాయుడు కి నారా లోకేష్ తమ సమస్యను పరిష్కరిస్తామని గతంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుడగ సంఘం హక్కుల పోరాట రాష్ట్ర అధ్యక్షులు ఎలమర్తి మధు, రాష్ట్ర బుడగ సంఘం యూత్ అసోసియేషన్ మోతీ గౌరీశ్వర్,వెంకటేశ్వర్లు మొదలైన సంఘం వారు పాల్గొన్నారు.

### గోపన్నపాలెంలో మీ భూమి మీ హక్కుపై
# రెవిన్యూ గ్రామసభ




2

నవభూమి
జిల్లా అనుబంధం
12 డిసెంబర్,2024 గురువారం | పేజీలు:6
www.epaper.navabhoomi.in



### రైతుల సమస్యల పరిష్కారమే
# చంద్రబాబు ధ్యేయం

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**అనంతపురం డిసెంబర్ 11 నవభూమి** రైతుల సమస్యల పరిష్కారమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు .కొత్తచెరువు మండలం బైరాపురం పంచాయతీలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ రెవెన్యూ సదస్సులలో తగా దా భూములను పరిష్కరించుకోవాలని కోరారు. మేలు చేసే ప్రభుత్వాన్ని ఎల్లప్పుడు గుర్తు పెట్టుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా ఈ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు . రాష్ట్రంలో సంక్షేమం ,అభివృద్ధి కార్యక్రమాలు సమగ్ర అభివృద్ధితో ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని గుర్తుపెట్టుకొనిఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు .మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ,పుట్టపర్తి నియోజకవర్గంలో మన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎం ఎల్ ఏ చిన్న వయసులో నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పలు అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించారని గుర్తు చేశారు .అంతేకాకుండా ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని అసెంబ్లీలో మాట్లాడిన అంశంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని అభినందించిన విషయాన్ని గుర్తు చేశారు. 195 చెరువులకు నీళ్లు ఇవ్వాలని ,బుక్కపట్నం చెరువు రైతుల సమస్యలపైన , వడ్డేర్ల సమస్యలపైన, పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధిపైన ,పరిశ్రమల ఏర్పాటుపైనే అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అభినందించారు. అతి త్వరలో రేషన్ కార్డులు లేని వారికి కొత్త కార్డులు, పింఛన్లు, ఇల్లు, ఇంటి పట్టాలు మంజూరుకు ప్రభుత్వం చర్యలూ తీసుకుంటుందని తెలిపారు. రెవిన్యూ సదస్సులో 40 రకాల సమస్యలు పరిష్కారం చూపాలని ఈ చట్టంలో ఉంది. దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నీలకంఠ రెడ్డి,సర్పంచ్ రవి , సీఐ ఇందిరా, వ్యవసాయ అధికారి నటరాజ్ , టిడిపి కూటమి పార్టీ నాయకులు,టీడీపీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.




### నర్సీపట్నంలో సిపిఎం పార్టీ 24వ జిల్లా మహాసభలకు ఇంటి ఇంటికి విరాళాలు ఇవ్వండి

2

# 14న సాల్వేషన్ ఆర్మీ మిలీనియం చర్చ్ ప్రారంభోత్సవం

## చర్చి నిర్మాణానికి ఉత్తమ ఉపాధ్యాయులు పల్లె యోహాను చంద్రహాస వితరణ





**దెందులూరు. డిసెంబర్ 11 నవభూమి** ఆధ్యాత్మిక అభివృద్ధి లక్ష్యంగా దెందులూరు గ్రామానికి చెందిన రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు దివంగత పల్లె యోహాను చంద్రహాస దంపతులు గౌడ వీధిలో సాల్వేశ్ ఆర్మీ మిలీనియం చర్చ్ నిర్మాణానికి స్థలాన్ని దానం చేశారు. దెందులూరు కోర్ ఆఫీసర్ మేజర్ కాకి రమణయ్య డివిజనల్ కమాండర్ రాష్ట్రీయ అధికారులకు విషయాన్ని తెలియజేశారు. ఉన్నతాధికారులు నూతన చర్చి నిర్మాణానికి ఆదేశాలు మంజూరు చేయటం సంఘస్తులు సైతం తమ వంతు సహాయ సహకారాలు అందించడంతో చక చక నూతన చర్చి నిర్మాణం ఏర్పాటు జరిగింది. ఈనెల 14న రాష్ట్రీయ కార్యదర్శి లెఫ్టినెంట్ కల్నల్ మాసిలా మోని స్టాలిన్ వైయస్ కేజియాల్ స్టాలిన్ చేతుల మీదుగా నూతన చర్చి ప్రారంభోత్సవం జరుగుతుంది. సాల్వేషన్ఆర్మీ డివిజనల్ కమాండర్ జర్నీ మోషే జల్లి మేరీ స్థల దాత కుటుంబ సభ్యులు సంఘస్తులు గ్రామస్తులు సాల్వేషనర్మీ అధికారులు కార్యక్రమంలో పాల్గొంటారని కోర్ ఆఫీసర్ మేజర్ కాకి రమణయ్య వివరించారు.

# తాగునీటి సమస్య రాకుండా చూడండి

## శిల్పారామం కాలనీలో నూతన బోరు తవ్వకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అనంతపురం డిసెంబర్ 11 నవభూమి** పుట్టపర్తి మున్సిపాలిటీలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. పుట్టపర్తి మున్సిపాలిటీలోని షాదీ ఖానా వద్ద బుధవారం సత్య సాయి త్రాగునీటి పైప్లైన్ కు ఎమ్మెల్యే చేతుల మీదుగా భూమి పూజ చేశారు. అనంతరం శిల్పారామం కాలనీలో త్రాగునీటి పరిష్కారం కోసం నూతన బోరు త్రవ్వకాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,పుట్టపర్తి మున్సిపాలిటీలో నీటి ఎద్దడి నివారణకు కోటి 30 లక్షలతో శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. షాది ఖానా వద్ద నీటి సమస్య లేకుండా లక్ష రూపాయలతో పైపు లైన్ ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా శిల్పా రామం కాలనీలో లో రోడ్లు, త్రాగునీరు మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కాలనీ లో ప్రజలు త్రాగు నీటి సమస్య లేకుండా పూర్తిగా చర్యలు తీసుకుంటామని అందుకు నూతన బోరు త్రవకాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిచేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపాలిటీ నాయకులు పుడా మాజీ చైర్మన్ కడియాలసుధాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి ఓబులేసు, పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, మహమ్మద్ రఫీ ,కౌన్సిలర్ లక్ష్మీపతి,ఉమాపతి యాదవ్, అంబులెన్స్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## గోపన్నపాలెంలో మీ భూమి మీ హక్కుపై

# రెవిన్యూ గ్రామసభ

- రెవిన్యూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ గ్రామ సభల నిర్వహణ
- దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని
- ప్రజలు ప్రభుత్వం చుట్టూ తిరక్కుండా ప్రజల వద్దకే ప్రభుత్వ అధికారులు
- వినతిదారులతో నేరుగా మాట్లాడిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని

**దెందులూరు డిసెంబర్ 11 నవభూమి** మీ భూమి మీ హక్కు నినాదంతో భూముల రక్షణ కల్పించేలా ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొహి బిషన్) యాక్ట్ 2024 లో ప్రవేశపెట్టడం జరిగిందని దీనిని కొనసాగింపుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభ నిర్వహిస్తున్నామని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. బుధవారం దెందులూరు మండలం గోపన్న పాలెం గ్రామపంచాయతీ ఆవరణలో దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. దెందులూరు మండల ప్రత్యేక అధికారి జిల్లా హౌసింగ్ పీడీ సత్యనారాయణ దెందులూరు తాహసిల్దార్ బి సుమతి. రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగటం కాదు ప్రభుత్వ ప్రజల వద్దకు వెళ్లి సమస్య పరిష్కరించాలనేది ఈ భూ రెవిన్యూ గ్రామ సభకు ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ సమావేశంలో దెందులూరు ఎంపీడీవో శ్రీదేవి. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు. టిడిపి నాయకులు మారగాని సత్యనారాయణ. ఏనుగు కేబుల్ శీను. బజారు గణేషు. చమళ్ళమూడి రాము. మాజీ ఎంపీటీసీ కొలంటి భవానీ ప్రసాద్. తెలుగు యువత నాయకులు బోర్రా చందు .జనసేన నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు. గ్రామ రెవెన్యూ అధికారి మారగాని రామారావు. మరియు మండల స్థాయి అధికారులు. సచివాలయ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.









## నర్సీపట్నంలో సిపిఎం పార్టీ 24వ జిల్లా మహాసభలకు

# ఇంటి ఇంటికి విరాళాలు ఇవ్వండి

**మాడుగుల డిసెంబర్ 11 నవభూమి** మండలంలో ఆవురువాడ పంచాయితీలో తుమ్మవానిపాలెం చినగోర్రిగెడ్డ సితబందలి గ్రామాలలో విరాళాలు అడుగుతూ ప్రచారం చేశారు. ఈనెల 20 నుంచి 22 వరకు నర్సీపట్నంలో జరిగే అనకాపల్లి జిల్లా సిపిఎం పార్టీ 24 వ జిల్లా మహాసభలకు ఇంటి ఇంటికి విరాళాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి మండల నాయకురాలు కె.భవాని పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 20. 21. 22. తేదీలలో నర్సీపట్నంలో జరుగుతున్న అనకాపల్లి జిల్లా సిపిఎం పార్టీ 24 వ జిల్లా మహాసభలు మూడు సంవత్సరాల కు ఒక్కసారి జరిగే ఈ మహాసభలను జయప్రదం కోసం ప్రజలు సహాయ సహకారాలు అందించాలని ఇంటి ఇంటికి విరాళాలు ఇవ్వాలని కోరారు.ఈ మహా సభల్లో నూతనంగా ఏర్పడ్డ అనకాపల్లి జిల్లా లోని అన్ని మండలాలు , మండలాల్లో ఉన్న పంచాయతీలు , పంచాయతీల్లో ఉన్న గ్రామాలు సమగ్ర అభివృద్ధి చేయాలని సుగర్ ఫ్యాక్టరీలను అదునీకరించి తెరిపించాలని జీడి పంటకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలన్నారు.నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను ఐదవ షెడ్యూల్ లో చేర్చాలని ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని , రైతులు పండించే పంటలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు విస్తారంగా పెట్టి మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని, ఎన్నికల ముందు అంగన్వాడీ ఆశ మధ్యహ్న భోజన కార్మికులకు ఐకెపి అన్ని రకాల స్కీం వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని జిల్లాలోని భూ కుంభకోణాలపై దర్యాప్తు జరపాలని పేదలు సాగులో ఉన్న పోడు ఫారెస్ట్ భూములకు బంజరు భూములకు సీలింగ్ భూములు కు పట్టాలు ఇవ్వాలని , వృత్తి దారులకు రక్షణ కల్పించి రుణాలు మంజూరు చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కార్మిక సమస్యలపై ఈ మూడు రోజులు చర్చించి భవిష్యత్తులో పోరాటాలకు పిలుపునివ్వడం అనేక తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని 24 మండలాల నుండి 500 మంది ప్రతినిధులు రాష్ట్ర నాయకులు ఈ మహాసభలకు హాజరవుతారని చెప్పారు.ఈ మహాసభలను విజయవంతం కోసం ప్రజలు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యానపల్లి సీతమ్మ , జోడి రాజులమ్మ , చినతల్లి దేముడమ్మ తదితరులు పాల్గొన్నారు.

మండల కార్యదర్శి ఇరట నరసింహ మూర్తి



## శ్రీనాగ అశ్విని పేరంటాలమ్మ తల్లి స్టేజి నిర్మాణం









**దెందులూరు డిసెంబర్ 11 నవభూమి** దెందులూరు నియోజకవర్గం లోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన స్వయంభుగా వెలసిన దెందులూరు మండలం గాలాయిగూడెం పూజారి వారి ఆడపడుచు గ్రామదేవత శ్రీ నాగ అశ్విని పేరంటాలమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి దాత. ఆలయ నిర్వాహకులు పూజారి శ్రీనివాసరావు కనకదుర్గ దంపతులు. పూజారి అన్నవరం దుర్గమ్మ దంపతులు రూ తమ సొంత నగదు సుమారు 5 లక్షల రూపాయలతో శ్రీ నాగస్విని పేరంటాలమ్మ తల్లి కళ్యాణమండపం స్టేజి నిర్మాణానికి ఆర్థిక సహకారం అందిస్తూ పనులను పూర్తిస్థాయిలో నిర్వహిస్తున్నారు. త్వరలో అమ్మవారు ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఉత్సవాల సమయానికి స్టేజి నిర్మాణం మరింత పెంచి పనులను పూర్తి చేస్తామని శ్రీ నాగ అశ్విని పేరంటాలమ్మ తల్లి ఆలయ నిర్వాహకులు పూజారి శ్రీనివాసరావు కనకదుర్గ, పూజారి అన్నవరం దుర్గంబ దంపతులు తెలిపారు. గాలాయగూడెం గ్రామస్తుల సహాయ సహకారాలతో ఈ ఆలయ అభివృద్ధి జరుగుతుందని వారు తెలిపారు.

## మీడియాపై దాడి చేసిన మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలి

### కొత్తపేట ప్రెస్ క్లబ్ డిమాండ్

**కొత్తపేట (నవభూమి విలేఖరి):** మంచు మోహన్ బాబు,మంచు మనోజ్ ఇద్దరూ ఒకరిపై మరొకరు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్న క్రమంలో న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన మీడియా పై మోహన్ బాబు విచక్షణా రహితంగా దాడి చేశారు.మైక్ లాగి మరీ మీడియా ప్రతినిధిపై ఆయన దాడి చేశారు.ఈ ఘటనలో సదరు మీడియా ప్రతినిధికి గాయాలు అయ్యాయి.న్యూస్ కవరేజ్ చేయడానికి వెళ్లిన మీడియాపై మోహన్ బాబు దాడి చేయడాన్ని కొత్తపేట ప్రెస్ క్లబ్ న్ బ,్ ్యలం ఖండించారం. వెంటనే సినీ నటుడు మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు





### గోపన్నపాలెం శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలలో

# బాలికల విభాగంలో కోకో పోటీలు

- క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి
- దెందులూరు ఎమ్మెల్యే చింతామనేని ప్రభాకర్





**దెందులూరు డిసెంబర్ 11 నవభూమి** క్రీడాకారులు తప్పనిసరిగా గెలుపోటములను సమానంగా స్వీకరించి ఓటమి చెందిన వారు ఓటమికి గల కారణాలను అన్వేషించుకుని మెలకువలు నేర్చుకుంటూ నిత్యం సాధన చేస్తూ క్రీడల్లో అభివృద్ధి చెందాలని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. గురువారం దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామంలోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల ఆవరణలో బాలికల కో కో క్రీడా పోటీలను గోపన్న పాలెం గ్రామం మాజీ సర్పంచ్ మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్( మిల్లు బాబు). దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్ తో కలిసి శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నతానియల్ లతో కలిసి బాలికల కో కో క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్స్ ఏలూరు అసోసియేషన్ అధ్యక్షులు ఆదిరెడ్డి సత్యనారాయణ. కోకో అసోసియేషన్ అధ్యక్షులు పీవీ రంగారావు. ఎరకుల సాంబశివరావు గోపన్నపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చలసాని శ్రీధర్ .టిడిపి నాయకులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ మారగాని సత్యనారాయణ. టిడిపి నాయకులు ఏనుగు కేబుల్ శ్రీను. బజారు గణేష్. చమళ్ళమూడి రాము. తెలుగు యువత నాయకులు బోర్రా చందు. జనసేన నాయకులు గోపన పాలెం గ్రామం మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు. భారతీయ జనతా పార్టీ దెందులూరు మండల అధ్యక్షులు మందూరి బుజ్జి గోపాల్.తణుకు. తాడేపల్లిగూడెం. రాజమండ్రి తో పాటు పలు కళాశాలకు చెందిన క్రీడాకారులు. పలువురు టిడిపి జనసేన భాజపా నాయకులు పాల్గొన్నారు.



# ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అనంతపురం డిసెంబర్ 11 నవభూమి** ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.కొత్తచెరువు శివాలయం వద్ద బుధవారం ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి తూము గేట్లను ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ లో అతి పెద్దదైన బుక్క పట్నం చెరువు కింద సుమారు నాలుగు వేల ఎకరాలకు పైగా ఆయకట్టు సాగవుతుందని తెలిపారు. 65 ఏళ్ల చరిత్రలో సుమారు 19 సార్లు కరువు వచ్చిందని తెలిపారు. అలాంటిది 2014 లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుక్క పట్నం చెరువు కు 3 సార్లు నీళ్లు ఇచ్చారని గుర్తు చేశారు.వైసిపి పాలనలో చెరువులకు ఒక చుక్క నీరు కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు.మళ్ళీ 2024 లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి తో పాటు చెరువులకు నీళ్లు ఇచ్చి రైతుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకొని పంటలు పండించుకోవాలని కోరారు. చివరి అయకట్టువరకు నీటిని అదే అందే విధంగా చూడాలని ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేలా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు నష్టపోయిన ప్రతి రైతుకు ఇన్సూరెన్స్ లేదా పంట నష్టపరిహారం మంజూరు చేసేలా మీ ప్రభుత్వం రైతు వెన్నంట ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం కొత్త చెరువు మరువ అజనేయ స్వామి ఆలయంలో జరిగిన వివాహానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు.పోతు లకుంట కు చెందిన బాగూరు రమేష్ కుమార్తె అనుష్ వెడ్స్ హరీష్ వివాహానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు ఇరిగేషన్ డి ఈ గంగాధర్ ఏఈ సుధాకర్ రాజు జమునబాయి కురబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు కొత్తచెరువు మండల రైతులు కోటమ్మ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులతో భూ సమస్యల పరిష్కారం



**ఎమ్మిగనూరు,డిసెంబర్ 11(నవభూమి):** రెవెన్యూ సదస్సులతో భూమి సమస్యల పరిష్కారం అవుతాయని నందవరం మండల తాహాశీల్దార్ శ్రీనివాసులు అన్నారు, నందవరం మండలం ముగతి గ్రామంలో రెవెన్యూ సదస్సు లో తాహశీల్దార్ కే శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథులుగా మండల ప్రత్యేక అధికారి రమణరెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించామన్నారు. రైతుల నుండి వినుతలను స్వీకరించారు. రైతులకు పరిష్కారం త్వరలోనే చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్,టీడీపీ ముగతి గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్, మండల అధికారులు డిప్యూటీ తాహశీల్దార్ మహేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జెర్మీయా,ముగతి గ్రామ రైతులు ప్రజల తదితరులు రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



**హొళగుంద. డిసెంబర్ 11 (నవభూమి)** గ్రామాల్లో నెలకొన్న భూముల సమస్యలను పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తాసిల్దార్ సతీష్ అన్నారు. మండల పరిధిలోని నేరనికి గ్రామంలో బుధవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. గ్రామంలో రీసర్వేతో భూముల కొలతలు తారుమారు కావడం, ఆనలైనలో భూములు ఎక్కువ, తక్కువ నమోదు కావడం వంటి సమస్యలు ఉంటే సదస్సులో అర్జీలు ఇవ్వా లని గ్రామస్థులకు సూచించారు. అనంతరం ముటేషన, చుక్కల భూములు, పేర్లు మార్పులు, చేర్పుల దరఖాస్తులు దాదాపు 42 దాకా వచ్చా యి. కార్యక్ర మంలో డిప్యూటీ తాసిల్దార్, వీఆర్వోలు, గ్రామ సర్వేలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**కౌతాళం, డిశంబర్ 11,(నవభూమిన్యూస్)** మండలకేంద్రమైన కౌతాళంలోని సహకార సంఘంలో కౌతాళం గ్రామానికి చెందిన డి. రాఘురామ రుణం పొందాడు. ఈనెల 3వ తేదీన పాముకాటుకు గురై మృతిచెందాడు. మృతుడు రఘురామ రుణం పొందినప్పుడు జనతా యాక్సిడెంట్ పాలసీని చేయించినట్లు సహకార సంఘం పీఐసీ రామరాజు, సీఈఓ వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు మంజూరైన ఇన్సూరెన్స్ చెక్కు రూ. 2 లక్షలను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. రఘురామ మృతి బాధాకరమన్నారు. సహకార సంఘంలో రుణాలు చేసుకున్న వారికి ఇన్సూరెన్స్ చేయించడం వల్ల ఆపద సమయాల్లో ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీఈఓ వెంకటేష్,సిబ్బంది పాల్గొన్నారు.



### కొల్లేరులో చెరువుల లీజుల వ్యవహారంపై

# ఏ విచారణకు ఐనా నేను సిద్ధం

◆ 2014 - ఈరోజు వరకుజరిగిన వాటిపై విచారణకు సిద్ధం: మాజీఎమ్మెల్యే అబ్బాయిచౌదరి సవాల్

**దెందులూరు డిసెంబర్ 11 నవభూమి** దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తనకు ప్రజల్లో ఉన్న మంచి పేరు పోగొట్టాలని టిడిపి నాయకులను కార్యకర్తలను తన ఇంటి పైకి పంపి నన్ను కావాలని అల్లరి చేస్తున్నారని నేను తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయాల నుండి శాశ్వతం గా తప్పుకుంటానని వైఎస్ఆర్సిపి నేత దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొటారు అబ్బయ్య చౌదరి సోషల్ మీడియా ద్వారా టిడిపి నాయకులకు సవాల్ విసిరారు.చింతమనేని ప్రభాకర్ తప్పు చేసినట్టు నిరూపితం అయితే అతని పై చర్యలు తీసుకునే దమ్ము తెలుగు దేశం పార్టీ కి ఉందా అనే ప్రశ్నించారు.చింతమనేని కుట్ర వలనే నాపై టిడిపి నేతల అసత్య ఆరోపణలు %-% మా ఇంటి ముందు అక్రమ ఆందోళనలు నా ఇంటి ముందు కూర్చుంది కొల్లేరు ప్రజలు కాదు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ప్రశాంతంగా ఉన్న ప్రాంతాల్లో సమస్యలు సృష్టించాలని, ఇది ఒక విషపూరిత పన్నాగం కొల్లేరును దోపిడీ వర్గాల నుండి కాపాడి, ప్రజలకు శాంతి భద్రతలు కల్పించింది నేను నేను డబ్బులు ఇవ్వాలని ఆరోపణలు చేస్తుంది తెలుగు దేశం పార్టీ నాయకులు...అది పచ్చి అబద్ధం నేను న్యాయ విచారణకు సిద్ధం మీ దగ్గర సాక్షాలు ఉంటే తీసుకురండి అని కొరారి అబ్బయ్య చౌదరిలి మాజీ శాసనసభ్యులు,దెందులూరు సవాల్ విసిరారు



### భూ తగాదాలు లేకుండా చేయడమే

# రెవిన్యూ కూటమి లక్ష్యం

◆ కడిమెట్ల గ్రామంలో రెవిన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ

◆ 7 వేల ఎకరాలు విస్తీర్ణం కలిగిన పెద్ద ఊరు కడిమెట్ల గ్రామం

◆ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా అమలు చేస్తా

◆ బీవీ మోహన్ రెడ్డి నగర్‌ను ఏర్పాటు చేసి 03 సెంట్ల స్థలాన్ని అందిస్తా

◆ ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి

**ఎమ్మిగగనూర్,డిసెంబర్11 (నవభూమి):** రాష్ట్రంలో భూ తగాదాలు లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం సీఎం చంద్రబాబు నాయుడు రెవిన్యూ సదస్సు ఏర్పాటు చేసిన భూ తగాదాలు లేకుండా చూస్తున్నారని, ఏ సమస్య ఉన్న శాశ్వతంగా పరిష్కారం చూపడానికే రెవిన్యూ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామంలో రెవిన్యూ సదస్సు కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ గత 5 ఏళ్లు మాజీ సీఎం జగన్ ముద్దులు పెట్టి గుద్దులు గుద్దారని, 151 సీట్లు నుంచి 11 సీట్లుకు ప్రజలు దింపారన్నారు. గెలిచిన 6 నెలల్లోనే ప్రజల ముందుకు వచ్చాము, గత వైసీపీ ఎమ్మెల్యేలు, అధికారులు ప్రజల ముందుకు వచ్చిన దాఖలాలు లేవన్నారు. మీ దగ్గరకు వచ్చి మీ సమస్యలు తెలుకొని ఆ సమస్యను 40 రోజుల్లో పరిష్కరించే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ రెవిన్యూ సదస్సు ద్వారా గ్రామంలో ఎంత భూమి ఉందో వివరాలు చెప్పకపోతే ప్రజలకు తెలిసేది కాదన్నారు. 7 వేల ఎకరాలు విస్తీర్ణం కలిగిన పెద్ద ఊరు కడిమెట్ల గ్రామం అని, ఇందులో 2 వేల ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. కడిమెట్ల గ్రామానికి తాగడానికి స్వేచ్ఛమైన నీరు అందిస్తామని, ఇంటి పట్టాలు అందిస్తామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో నా తండ్రి బీవీ. మోహన్ రెడ్డి నగర్ ను ఏర్పాటు చేసిన ప్రతి గ్రామంలో 3 సెంట్ల స్థలాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని శ్రీకారం చూడుతామన్నారు. తాత, మూతతాలు సంపాదించిన ఆస్తిని గత ప్రభుత్వం బొమ్మలు వేయాలని చూసింది, ఈ రాష్ట్రానికి ఎంతో మంది గొప్ప ముఖ్యమంత్రులు అయ్యారు. వారి ఫోటో లు కాకుండా జగన్ ఫొటో పెట్టుకోవాలని చూశాడు, రాష్ట్ర ప్రజలు ఒక బటన్ నొక్కి ఇంటికీ పంపారన్నారు. ప్రతి ఒక్కరూ రెవిన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, తహసీల్దార్, శేషఫణి, స్పెషల్ ఆఫీస్, వీరుపక్షి రెడ్డి, చెన్న రెడ్డి, బాల్ రెడ్డి, మురళి కృష్ణ రెడ్డి, పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కరుణకర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, జగదీష్, మాజీ మండల కన్వీనర్ మల్లికార్జున, మాజీ ఎంపీపీ శంకరయ్య, కేశన్న, సోమశ్వర రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## గిరిజనుల ఉపాధి కల్పనకు ప్రభుత్వం కృషి:ఎమ్మెల్యే బండారు





**మాడుగుల డిసెంబర్ 11 నవభూమి** మండలం లోని జాలంపల్లి పంచాయతీ కామ కూటం గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ షెడ్ కు భూమి పూజ బుధవారం నిర్వహించారు.ఈ భూమి పూజ కార్యక్రమానికి మాడుగుల నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బండారు సత్య నారాయణ మూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గం అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఆయన అన్నారు.అలాగే నియోజక వర్గం లో సమస్యల పరిష్కారానికి ప్రాదాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే కామ కూటం గ్రామం చుట్టుపక్క గ్రామాల కి మంచి అభివృద్ధి దిశగా ఉండాలని చెప్పారు.అలాగే రెండు మూడు నెలల్లో పెద్ద డాక్టర్ల ఆధ్వర్యం లో మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ కె.అప్పారావు , ప్రభుత్వ అధికారులు , టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు, మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు , సెక్రెటరీ దేవుడు,ఎంపీటీసీ గంగరాజు, సత్యారావు ,శ్రీను, పుప్పాల రమేష్ , గాది రాయి సర్పంచ్ సూర్యనారాయణ, కోఆర్డినేట్ అప్పారావు ,పవన్ కళ్యాణ్ కూటమి నాయకులు కార్యకర్తలు గిరిజనులు పాల్గొన్నారు.

## సిద్ధరాంపురంలో విశాలాక్షి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

### రామలింగారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభం

**అనంతపురం డిసెంబర్ 11 నవభూమి** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం సిద్దారంపురం గ్రామంలో సొంతఖర్చు తో గుడి నిర్మించి వేలాది మంది సమక్షంలో అంగరంగ వైభావంగా శ్రీ శ్రీ శ్రీ విశాలాక్షి అమ్మవారి విగ్రహప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎం పిపార్థసారథి టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి , ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు అంబికా లక్ష్మినారాయణ కుమారుడు అంబికా విక్షిత్ ,పర్వాతనేని శ్రీధర్ బాబు ,,విశాలాక్షి ,,దండు శ్రీనివాసులు , డేగల కృష్ణమూర్తి , సుదర్శన్ నాయుడు , అశోక్ కుమార్ ,, బాల రంగయ్య, పాండు, రామలింగారెడ్డి మిత్రులు, శింగనమల నియోజకవర్గ టీడీపీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, కాటప్పగారి రామలింగారెడ్డి కుటుంబ సభ్యులు, సిద్దారంపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# 13న రైతుల సమస్యపై భారీ ర్యాలీ నిర్వహిస్తాం

- కరపత్రాలను విడుదల చేసిన వైసిపి ఇన్చార్జి బుట్టా రేణుక





**ఎమ్మిగనూరు,డిసెంబర్ 11(నవభూమి):** రైతుల సమస్యపై జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు భారీ ర్యాలీ నిర్వహిస్తామని ఎమ్మిగనూరు వైసీపీ ఇన్చార్జి బుట్ట రేణుక అన్నారు.పట్టణంలోని శిల్పా ఎస్టేట్ నందు వైయస్సార్సిపి పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి బుట్టా రేణుక అన్నదాతను నట్టేటా ముంచిన కూటమి ప్రభుత్వంపై రైతులతో కలసి రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి పార్టీ ఈనెల 13వ తేదీన కలెక్టర్ల కార్యాలయాల ముందు తలపెట్టిన నిరసన కార్యక్రమం యొక్క కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో బుట్టా రేణుక మాట్లాడుతూ అన్నదాతా సుఖీభవ అంటూ ఏడాదికి రూ.20వేలు ఇస్తామంటూ రైతులతో ఓట్లేయించుకుని వారిని దగాచేసి పచ్చి మోసం చేసిందని ఖరీఫ్ ముగిసింది,రబీ వచ్చింది అయినా అన్నదాత సుఖీభవ పెట్టుబడి సహాయం అందక రైతులు గగ్గోలు పెడుతున్న బడ్జెట్లో రూ.10,700 కోట్లు పెట్టాల్సి ఉండగా దాని ప్రస్తావనే లేదని అన్నారు.జగనన్న హయాంలో ఏటా క్రమం తప్పకుండా డా వైయస్సార్ రైతు భరోసా కింద మేనిఫెస్టోలో ఏడాది రూ.12,500 పెట్టింది కాని మరో వేయి పెంచి ఏడాదికి రూ.13,500 చెప్పిన దానికంటే మిన్నగా ఐదేళ్లలో 53.52లక్షల మందికి రూ.34,288 కోట్ల పెట్టుబడి సహాయం ఇచ్చి గొప్పగా జగనన్న అమలు చేశారని తెలిపారు.జగన్ హయాంలో 75 కేజీల బస్తా కనీస మద్దతు ధర రూ.1725లు కాని బాబు పాలనలో రూ.1300ల లోపే రూ.400ల మేర నష్టపోతున్న రైతులు,ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో దళారీల సిండికేట్గా మారి రైతులను దోచుకుంటున్నారని అన్నారు.ఫోన్లో హాయ్ మెసేజ్ పెడితే చాలన్న మంత్రి రైతులు వేలసార్లు హాయ్లు చెప్పినా కరుణించేవారు కనిపించడంలేదని తెలిపారు.అకాల వర్షాల సమయంలోనూ రైతుల పంటను కాపాడేందుకు కనిపించని చర్యలు అనేక ప్రాంతాల్లో నీట మునిగిన ధాన్యం,రంగు మారిన ఈ ధాన్యం కొనుగోలు పట్టించుకోని ప్రభుత్వం నెపాన్ని దగువ స్థాయి ఉద్యోగులపై వేసి తప్పించుకునే ప్రయత్నంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం అని అన్నారు.వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఈ%-%క్రాప్ ద్వారా శాస్త్రీయంగా పంటల సాగు లెక్కలు రైతుల కల్లాల నుంచి ధాన్యం మిల్లుకు చేరే వరకు అధికారులు పర్యవేక్షణ రైతుల నుంచి శాంపిళ్ళ సేకరణ,గన్నీబ్యాగులు,రవాణా వాహనాలు అందుబాటులో ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు ఎక్కడా దళారీలు లేని వ్యవస్థను వైయస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేసి టీడీపీ ప్రభుత్వం దిగిపోతూ రైతులకు రూ.960 కోట్లు దాన్యం బకాయిలు తీర్చిన వైయస్సార్సీపీ ప్రభుత్వం.రైతులపై పైసా భారం పడకుండా 2019-24 మధ్య వైయస్సార్ ఉచిత పంట బీమా ఏ సీజన్లో పంట నష్టం జరిగితే అదే సీజన్ ముగిసేలోపే రైతుల ఖాతాల్లో జమ గడచిన ఐదేళ్లలో 5.42 కోట్ల ఎకరాలకు, 2.04 కోట్ల మందికి బీమా కవరేజీ 54.55 లక్షల మంది రైతులకు రూ.7,802.08 కోట్ల బీమా పరిహారం అందించారన్నారు.2014లో కూడా చంద్రబాబు బేషరతుగా పంట రుణ మాఫీ చేస్తానంటూ కుర్చీకోసం హామీలు ఇచ్చి అధికారం దక్కాక రైతులకు మోసం చేశారు మోసాలు చెయ్యడం చంద్రబాబు కొత్తేమి కాదని అది ఆయన నైజమని అని అన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చెయ్యాలని,రంగుమారిన ధన్యాన్ని ఆర్బికెల ద్వారా కొనుగోకు చేసి మద్దత్తు ధరలను అందించి రైతులను ఆదుకోవాలని,ఉచిత పంట భీమా ను అమలు చేసి రైతులపై భారం పడకుండా రైతులని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది అని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వై రుద్ర గౌడ్,బిఆర్ బసిరెడ్డి,నజీర్ అహమ్మద్,సునీల్ కుమార్,నాగేషప్ప,హాలహార్వి గద్దం నారాయణ రెడ్డి,కేశన్న,బందే నవాజ్,కృష్ణ రెడ్డి,ప్రమోద్ రెడ్డి,యు కె రాజశేఖర్,శివప్ప గౌడ్,కోటేకల్ లక్ష్మన్న,ఎమ్మిగనూరు పట్టణ మరియు మండల, నందవరం,గోనెగండ్ల మండలాల ఎంపిపిలు,జట్పిటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచులు,వార్డు ఇంచార్జులు,ఎంపిటీసీలు,సచివాలయ కన్వీనర్లు,గృహ సారధులు,పార్టీ అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దు చేసిన ప్రభుత్వం ఎన్డీఏ నే

- రైతులను ఆదుకోవడమే ముఖ్యమంత్రి లక్ష్యం
- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**అనంతపురం డిసెంబర్ 11 నవభూమి** శింగనమల నియోజకవర్గ పరిధిలోని నార్పల మండలం లోని బి.పప్పూరు, పుట్లూరు మండలంలోని శనగల గూడూరు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరిగాయి.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేసి,ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కి,కూటమి ప్రభుత్వానికి దక్కుతుందనితెలిపారు.త్వరలోనే భూకబ్జాల కు పాల్పడేవారి పై కఠిన చర్యలు కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు.గత వైసీపీ పాలనలో పేదల భూములు ను దౌర్జన్యంగా ఆక్రమించి,రైతులు ను బాధపెట్టిన ఘనత జగన్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.వైసీపీ భూదాహానికి పేదలు మరణించారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం లో భూ అక్రమాలను వెలికి తీసి ప్రజలకు న్యాయం చెయ్యాలనే రెవెన్యూ సదస్సులను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతెలిపారు.నిర్భయంగా భూముల విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలు పై అర్జీలు ఇవ్వాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రజలకు తెలిపారు.రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలు పై నిర్లక్ష్యం లేకుండా జవాబుదారీతనం గా పనిచేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అధికారులకు సూచించారు.ఈ రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కోరారు.



## 14న నీటి సంఘం ఎన్నికలు



**మాడుగుల డిసెంబర్ 11 నవభూమి** మండలం లోని ఈ నెల 14 న నీటి సంఘం ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఇరిగేషన్ ఏ ఈ భార్గవ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం తహసీల్దార్ కె. రమా దేవి తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు ఎన్నికల వివరాలను వివరించారు. అనంతరం ఏ ఈ భార్గవ్ కుమార్ మాట్లాడుతూ మండలం లోని 14 మైనర్ , 8 మీడియం నీటి సంఘాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని మండలం లోని అన్ని గ్రామాల లో దండోరా ద్వారా తెలియజేస్తున్నా మని ఆయన తెలిపారు.

## రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం.. తప్పిన ముప్పు:ఎస్సై మహమ్మద్ రఫీ

**మేదరమెట్ల,నవంబర్11(నవభూమి)**కొరిశపాడు మండలంలోని బొడ్డువాని పాలెం వద్ద మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మహారాష్ట్ర నుంచి చెన్నై వెళుతున్న ఆర్మీ కంటైనర్ లారీ బొడ్డువానిపాలెం వద్ద డీజిల్ కొట్టించుకునేందుకు ఆగింది. ఈ క్రమంలో కొమ్మలపాడు నుండి చెన్నై కు బియ్యం లోడుతో వెళ్తున్న లారీ ఆగి ఉన్న ఆర్మీ కంటైనర్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బియ్యపు లారీ లో మంటలు చెలరేగటంతో క్యాబిన్ లో ఇరుక్కుపోయిన డ్రైవర్ పక్కనే ఉన్న నీటిని తీసుకొని ఆర్పుకునే ప్రయత్నం చేశాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారు కూడా మంటల్ని ఆర్పి వేశారు. అప్పటికే డ్రైవర్ పాక్షికంగా మంటలకి కాలిపోయాడు. హుటా హుటిన అతని ఒంగోలు ఆసుపత్రికి తరలించారు. ఎస్సై మహమ్మద్ రఫీ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును క్షుణ్ణంగా ఇన్వెస్టిగేషన్ చేశారు. బియ్యం సరఫరా యజమాని నుండి ఎస్సై వివరాలను అడిగి తెలుసుకున్నారు. చెన్నై నుండి షిప్ లో బియ్యం శ్రీలంకకు సరఫరా చేస్తున్నట్లు యజమాని తెలియజేశారు. అయితే ఆర్మీ కంటైనర్ లారీలో ఏ సామగ్రి ఉంది అనేది తెలియాల్సి ఉంది? . ఒకవేళ కంటైనర్ లారీలో మందు గుండు సామాగ్రి ఉండి ఉంటే పెను ప్రమాదం ఏర్పడేదని స్థానిక ప్రజలు భయాందోళన వ్యక్తం చేశారు. ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహమ్మద్ రఫీ తెలియచేశారు.






## బిజెపి సీనియర్ నాయకులు అయ్యా వేమ జన్మదిన వేడుకలు





**అమలాపురం.డిసెంబర్10.(నవభూమి ప్రతినిధి.)** బిజెపి సీనియర్ నాయకులు బిజెపి మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీవేమ 62వ జన్మదిన వేడుకలను మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం రాజోలు ఎమ్మెల్యే. దేవ వరప్రసాద్ క్యాంపు కార్యాలయంలో దేవ వరప్రసాద్ ఆధ్వర్యంలో అయ్యాజీ వేమ జన్మదిన వేడుక లు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి అందరికీ పంచి. అభినందనలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్యే ఆయన చేసిన సేవలను కొనియాడారు అనంతరం పలువురు నాయకులు అభిమానులు పుష్పగుచ్చాలతో ఆయన సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సాయిబాబు రాజు . గుండు భోగుల నరసింహ రావు. ఎన్డీఏ కూటమి నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పడకేసిన పారిశుద్ధ్యం పట్టించుకోని అధికారుల

**బాపట్ల - నవభూమి :** పట్టణంలోని సూర్యలంక వెళ్ళు మార్గంలో గర్ల్స్ హైస్కూల్ ,కాలేజ్ ఎదురుగా ఉన్న రోడ్డు ,స్కూల్ గేట్ మధ్య ఉన్న ఖాళీ స్థలములో ఇష్టానుసారంగా పాడైన పోయినటువంటి కూరగాయలు అరటికాయలు టిఫిన్ తిన్న పేపర్లు కవర్లు పారిశుద్ధ కార్మికులు రోడ్ కి ఇరువైపులా శుభ్రపరిచి అన్ని రకాల చెత్తను మొత్తం స్కూల్ ఎదురుగా తీసుకొచ్చి నిల్వ ఉంచారు. దుర్వాసనతో బాలికలు బాగా ఇబ్బంది పడుతున్నారు. ఇలా దుర్వాసన పీల్చడం వల్ల అనారోగ్య పాలయ్య అవకాశాలు ఉన్నాయి. పక్కనే ఉన్న కూరగాయలు దుకాణానికి వచ్చే ప్రజలు స్కూల్ కి వెళ్ళు బాలికలకు పిల్లలకి ఇబ్బందికరంగా మారింది. మున్సిపల్ కమిషనర్,అధికారిలు వెంటనే స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని బాలికల తల్లిదండ్రులు కోరుతున్నారు.



## పుట్లూరు, కోమటికుంట్ల చెరువులకు వెంటనే నీరు చేరాలి

### గండ్లు పడిన చోట మరమ్మత్తులు చేయండి

### అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ





**అనంతపురం డిసెంబర్ 11 నవభూమి** శింగనమల నియోజకవర్గం పుట్లూరు, కోమటికుంట్ల, గరుగు చింతలపల్లి, చెరువులను నీటితో నింపి కూటమి ప్రభుత్వం అంటే ఏందో చూపిస్తామని మీడియా సమావేశంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి తెలియజేశారు. సింగనమల నియోజర్గం పుట్లూరు మండలం,సుబ్బరాయ సాగర్ గేట్లను ఎత్తి,నీటిని విడుదల చేశామని అయితే చింతకుంట (14.7%ఎఐ%) కెనాల్ దగ్గర కల్వర్టు కూలడంతో నీరు వృధాగా పోతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి అర్ధరాత్రి అధికారులతో కల్సి హుటాహుటిన బయలుదేరి గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. నీటి ప్రవాహాన్ని కట్టడిచేసి ఎక్కడైతే గండిపడిందో వెంటనే అక్కడ మారమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి అధికారులతో మాట్లాడుతూ వీలైనంత తొందరగా గండినీ పూడ్చి మరమ్మత్తు పనులు చేసి పుట్లూరు చెరువు,కోమటికుంట్ల,గరుగు చింతలపల్లి, చెరువులకు నీరు చేరాలని సూచించారు. కూలిన కల్వర్టు వలన నీరు సకాలంలో చెరువులకు రావేమో అని రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే బండారు శ్రావణి తెలిపారు. కూటమి ప్రభుత్వం చెప్పినట్లు పుట్లూరు, కోమటికుంట్ల, గరుచింతలపల్లి చెరువులకు కచ్చితంగా నీరు అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే బండారు శ్రావణి తెలిపారు. 48 గంటల్లోపు 70 శాతం గండి పూడ్చడం పనిని పూర్తి చేపించామని మరి కొంత మిగిలి ఉన్న పనిని కూడా త్వరగతిన పూర్తి చేయాలని అధికారులనుఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు,కోమటికుంట్ల గరుగు చింతలపల్లి, చింతకుంట, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఇటు సార్వా.. అటు దాళ్వా

**భీమవరం - నవభూమి :**వరుస వాయుగుండాలు, అల్పపీడనాలతో సాగు పనులకు ఆటం కాలు కలుగుతున్నాయి. అయినప్పటికీ రైతులు ఇటు సార్వా మాసుళ్లు, అటు దాళ్వా నారుమడుల పనులను ముమ్మరంగా చేస్తున్నారు. పది రోజుల క్రితం తుఫాన్‌తో సార్వా మాసూళ్ళు కొన్ని రోజులు నిలిచిపోయాయి. వారం రోజుల్లో 80 వేల ఎకరాలు మాసూళ్లు చేశారు. దీంతో జిల్లాలో లక్షా 95 వేల సార్వా పంటకు లక్షా 35 వేల ఎకరాల పంట మాసూళ్లయ్యింది. ఇంకా 59 వేల ఎకరాలు జరగాలి. వీటిని మరో నాలుగు రోజుల్లో పూర్తి చేసేలా రైతులు అడుగులు వేస్తున్నారు. మాసుళ్ళు జరుగుతుండగానే వచ్చే దాళ్వాకు నారుమడులు వేయడంపైన రైతులు దృష్టి పెట్టారు. దాళ్వా పంట రెండు లక్షల 25 వేల ఎకరాలకు గాను, పది వేల ఎకరాల వరకు నారుమడులు వేయాలి. ఇప్పటికీ వ్యవసాయ అధికారుల లెక్కలు ప్రకారం 256 ఎకరాల్లో నారుమడులు వేశారు. వారం రోజుల్లో నారుమడులు పూర్తి చేసే ఆలోచనలో రైతులు ఉన్నారు. వచ్చే నెల పదో తేదీలోపు నాట్లు వేయాలని అంచనా వేస్తున్నారు. ఆ విధంగా నారుమడులు పడితేనే దాళ్వా సక్రమంగా సాగి దిగుబడి బాగుంటుందని భావిస్తున్నారు. అల్పపీడన హెచ్చరికలతో ఆందోళన నెలకొంది.